# ఆడియన్స్ పేజి

## ఆల్ కరెక్టుకు బహుమతి – గిఫ్ట్ చెక్

### బిట్లు-డెబిట్లు-6

| చిత్రాలు | | సంగీత దర్శకులు | |
|---|---|---|---|
| 1. అనుగ్రహం | — | చాంద్ | (   ) |
| 2. పగబట్టిన పడుచు | — | నిత్యానంద్ | (   ) |
| 3. అమ్మాయిల శపథం | — | చిట్టిబాబు | (   ) |
| 4. యమకింకరుడు | — | ఎ. ఎ. రాజ్ | (   ) |
| 5. శ్రీమతి | — | వన్‌రాజ్ భాటియా | (   ) |
| 6. బంగారు సంకెళ్ళు | — | యం. రంగారావు | (   ) |
| 7. చిన్నారి పాపలు | — | విజయభాస్కర్ | (   ) |
| 8. సీతారామ కళ్యాణం | — | పి. లీల | (   ) |
| 9. రాఘవేంద్రస్వామివైభవం | — | చంద్రశేఖర్ | (   ) |
| 10. విక్రమార్క విజయం | — | గాలిపెంచల నరసింహారావు | (   ) |

పంపినవారు : కె. సోమశేఖర్ (హైదరాబాద్)

**బిట్లు-డెబిట్లు- 4 సొల్యూషన్**

**బహుమతి పొందినవారు**: కె. రాఘవ (విశాఖపట్నం)

చదరంగం (6). మహాబలుడు (8). ఋష్యశృంగ(1). సుగుణసుందరికథ (9). విష్ణుమాయ (4). ప్రచండభైరవి (7). నిర్దోషి (2). తోబుట్టువులు (5). ప్రేమలో ప్రమాదం (10). ఖైదీ కన్నయ్య (3).



ఈవారం ఈ శీర్షికలో కథల ఎన్నిక౦

## గెస్ట్ ఎడిటర్ : వి.ఎస్. నారాయణ



నిర్ణీతమైన వాక్యాన్ని ఆధారంగా తీసుకొని కథ రాయటం చాలా కష్టం! అయినా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఒకే సంభాషణ మీద కథ రాయటం కనుక చాలామంది కథను ఒకటి రెండు విషయాల చుట్టూనే తిప్పటం జరిగింది.

భాష, చదువుతున్నప్పుడు పాఠకులలో ఉత్సుకత కలిగించే తీరు... ఇవి రెండూ పుష్టిగావున్న రెండు కథల్ని ఎంపిక చేశాను. ఆ రచయిత(త్రి)కి నా అభినందనలు. అలాగే పాల్గొన్న అందరికీనూ.

నాగురించి నేను ఏంచెప్పుకోగలను? యాభై సంవత్సరాలక్రితం గుంటూరులో పుట్టి, దాదాపు 250 కథలు, 10 నవలలు, కొద్దిగా రేడియో నాటకాలు... స్టేజీ నాటికలు... రాశాను.

'స్రవంతి'కి నా శుభాకాంక్షలు.

సెలవా మరి!

'స్రవంతి నెం. 3'లో ఇచ్చినవాక్యం- "అవును, నాపేరు చంద్రశేఖర్" చెప్పాడు కృష్ణారావు స్థిరంగా"- ఆధారంగా రాసిన కథలు

## అతడు

అదేపనిగా తలుపు బాదుతున్నారెవరో. జానకమ్మ వీధితలుపు తెరిచింది.

ఎవరో యువకుడు నిలబడివున్నాడు.

"ఎవరు?" అడిగింది జానకమ్మ.

ఆ యువకుడు నమస్కరించి, "రావుగారు ఇప్పుడు రమ్మన్నారు. ఉన్నారా అండీ ఇంట్లో?" అడిగాడు వినయంగా.

వెంటనే ఆవిడకు గుర్తొచ్చింది.

'చంద్రశేఖర్ అనే అబ్బాయి ఒకసారి వెయ్యిరూపాయలు అప్పు ఇచ్చాడు. అతనికి 500 రూపాయలు ఇచ్చి మిగతాది త్వరలో సర్దుబాటు చేస్తామనిచెప్పు. ఆ అబ్బాయి దగ్గర అప్పు తీసుకొని చాలారోజులైంది. పాపం చాలా మంచివాడు కాబట్టే ఇప్పటివరకు అడగలేదు.' అన్న భర్త మాటలు గుర్తుకొచ్చాయి ఆమెకు.

"ఆయన కోర్టుపనిమీద తిరుగుతున్నారు. రా కూర్చోబాబూ, ఇప్పుడేవస్తారు" అందామె.

"లేదండీ, నాకు అర్జెంటు పని వుంది.

ఇప్పుడు వూరెళ్ళారు. ఆయన మీకేమీ చెప్పలేదా?" అన్నాడు కృష్ణారావు లోపలికివస్తూ.

"నీపేరు చంద్రశేఖరే కదుబాబూ" అంది జానకమ్మ.

"అవునండి" అన్నాడు వినయంగా కృష్ణారావు.

"కూర్చో బాబూ" అంటూ జానకమ్మ లోనికివెళ్ళి కప్పుతో టీ పట్టుకొని వచ్చి ఇచ్చింది

"ఇప్పుడెందుకండి?" అంటూ కప్పు అందుకొని చేతికున్న వాచీవంక చూసుకున్నాడు కృష్ణారావు.

కృష్ణారావు టీ తాగుతుంటే చెప్పింది జానకమ్మ, "బాబూ ఈ సారికి 500 రూపాయలు మీ అప్పు తీరుస్తున్నాం. మిగతా 500 రూపాయలు రెండునెలల్లో సర్దుబాటుచేసేస్తాం బాబూ" అని. ఇంతలో వీధితలుపు తీసుకొని వచ్చింది కూతురు రోజా. ఎవరు అన్నట్లు ప్రశార్థకంగా చూసింది తల్లివైపు. జానకమ్మ నిశ్శబ్దంగా లోనికి నడిచి బీరువాలోవున్న 500 రూ॥లు తీసుకొని ఒకసారి లెక్కపెట్టసాగింది. తల్లివెనుకే వెళ్ళిన రోజా ఆశ్చర్యంగా అడిగింది, "ఎందుకమ్మా ఆ డబ్బు? అతనెవరూ?" అని. "చంద్రశేఖర్ అటమ్మా. మనకి ఆరోజు ఆపదలో ఆదుకొని మీనాన్నగారికి అప్పు ఇచ్చాడే ఆ అబ్బాయట. 500రూ॥లు ఇచ్చి పంపమని చెప్పారు మీ నాన్నగారు."

రోజా చరచరా ముందుగదిలోకి వచ్చింది.

"మీపేరు చంద్రశేఖరా?" అడిగింది సూటిగాచూస్తూ.

"అవును. నా పేరు చంద్రశేఖర్" అన్నాడు స్థిరంగా కృష్ణారావు. తల విదిలించింది రోజా. ఆమె కళ్ళల్లో ఎర్రజీరలు. "ఎయ్ మిస్టర్ గెటవుట్" అరిచింది రోజా వీధితలుపు చూపిస్తూ.

"ఏమిటే నీకేమన్నా మతిపోయిందా?" అంది జానకమ్మ కోపంగా కూతుర్ని చూస్తూ.

"లేదమ్మా, వీడు చంద్రశేఖర్ కాడు. ఎవడో గుట్టంతా తెలుసుకొని వచ్చిన మోసగాడు. ఇప్పుడే పోలీసులకు ఫోన్‌చేస్తాను."

కృష్ణారావు తక్కునలేచి ఒక్క ఉదుటున వీధిలోకి పరిగెత్తాడు.

నిర్ఘాంతపోయింది జానకమ్మ.

"ఎంత తెలివైనదానివే, ఎలా పోల్చావే అమ్మాయ్ వీడు పచ్చిమోసగాడని!"

నవ్వి వూరుకుంది రోజా. సాయంత్రం తండ్రి వచ్చి తెలుసుకొని, ఆశ్చర్యపోయి అదే ప్రశ్న వేసాడు కూతుర్ని. తల్లీతండ్రీ ఎలాపోల్చావే వాడు మోసగాడని, ఎప్పుడూ అతనిమొఖంఎరగని దానివి కదా అని పదేపదే అడుగుతుంటే-

"మేమిద్దరం పెళ్ళి చేసుకుందాం అనుకున్నాం నాన్నా మీకు అప్పు ఇవ్వకమునుపే" చెప్పింది సిగ్గుపడుతూ రోజా.

—రాగతి రమ

(విశాఖపట్నం)

# మేడమ్....!! నన్ను క్షమించరూ!?

శ్రీమతి చంద్రశేఖర్, ఇద్దరు పిల్లలూ ప్రయాణ సన్నాహాలతో హడావిడి సాగిస్తున్నారు.

ఆఫీసుమీద చంద్రశేఖర్ వచ్చి ఇంటి ముందు ఆగాడు.

"డాడీ... వచ్చేశారు మమ్మీ" పిల్లల కేరింతలు.

"ఏమోయ్ శ్రీమతీ చిన్న ఆటంకం. నేను రావటంలేదు. అర్జంటు కేంపు తగిలింది. మా ఆఫీసరు నేనే రావాలంటున్నాడు. మీరు బయలుదేరండి. నేను రెండురోజుల తర్వాత వస్తాను. మా ఆఫీసు అటెండరు నా టిక్కెట్ కేన్సిలు చెయ్యడానికి వెళ్ళాడు. ఇవిగో మీ టిక్కెట్లు. వాడే మిమ్మల్ని రైలెక్కిస్తాడు. జాగ్రత్త!!"

పిల్లలు కొంచెం షాక్‌తిన్నా, ప్రయాణం ఆగనందుకు, రెండురోజుల్లో డాడీ వచ్చేస్తారన్నందుకు పెద్ద ఇబ్బంది ఫీలవ్వలేదు.

శ్రీమతిగారుకూడా ఉద్యోగిని కావటంవల్ల ఉద్యోగాల్లోసాధకబాధకాలు తెలిసుండటంవల్ల తల ఊపడం తప్ప ఏమీ మాట్లాడలేకపోయింది.

"ఓ...కే... టా... టా... కిరణ్... రమా" అంటూ వెళ్ళిపోయాడు చంద్రశేఖర్.

గోదావరి ఎక్స్‌ప్రెస్ కదలటానికి సిద్ధంగా వుంది. శ్రీమతి చంద్రశేఖర్, పిల్లలతో రిజర్వుడ్ బెర్తుల్లో కూర్చున్నారు. అటెండరు ఫ్లాస్కు నిండా కాఫీతెచ్చి, మిగిలిన చిల్లరనోట్లు జేబులోంచి తీయబోతూ శ్రీమతి చంద్రశేఖర్ బలవంతంమీద జేబులోనే ఉంచుకున్నాడు. దూరంగా మెయిన్‌గేటు దగ్గర హడావుడిగా ఓ కొండలాంటి ఆకారం ఉండలా దొర్లుకుంటున్నట్లు నడుస్తూ కనిపించాడు. పిల్లలు "అప్పా..." "అప్పా" అని గేలిచేసి నవ్వుతుంటే, తప్పని వారించింది తనూ నవ్వాపుకుంటూ శ్రీమతి చంద్రశేఖర్. రైలు కదిలింది, గాలికదిలింది.

కొండలాంటి మనిషి వాళ్ళ సీటు దగ్గరకే వచ్చి చిన్న లగేజ్‌నే అతిభారంగా దించి, టిక్కెట్టును, బెర్తునెంబరును చూసుకుని, చతికలబడ్డాడు. బెర్తు కుయ్యో మొర్రో అని మూగగా రోదిస్తుండగా.

పిల్లలు నవ్వును బలవంతంగా ఆపుకోవటం బ్రహ్మతరమైంది పాపం.

స్లీపర్ కోచ్ కండక్టరు, టిక్కెట్లు తనిఖీ చేసుకుంటూ వస్తున్నాడు. శ్రీమతి చంద్రశేఖర్ తనకు, అబ్బాయికి, రెండు పూర్తి టిక్కెట్లు, అమ్మాయి అరటిక్కెట్టు అందించింది. కూర్చున్న కొండగారుకూడా ఒక టిక్కెటిచ్చాడు. కండక్టరు ఆశ్చర్యపోయాడు. చార్టు పదేపదే చూస్తూ...

శ్రీ ఎస్. చంద్రశేఖర్ వయస్సు 45
శ్రీమతి ఎస్. చంద్రశేఖర్ ,, 35
ఎస్. కిరణ్ ,, 15
ఎస్. లత ,, 10

ఒక్కచోట కూర్చుని ప్రయాణం చేస్తున్న కుటుంబంలో, భార్య, పిల్లల టిక్కెట్లు భార్య ఇవ్వడం, భర్త తన టిక్కెట్టు మాత్రమే విడిగా ఇవ్వడం తన సర్వీసులో అదే ప్రథమం ఇంత. కొంతసేపు కొండ ఆకారాన్ని పరిశీలించి,

"సారీ మీ పేరు చంద్రశేఖరేనా?" అన్నాడు.

"అవును నా పేరు చంద్రశేఖర్" చెప్పాడు కృష్ణారావు స్థిరంగా.

కండక్టర్‌ని మౌనం, అయోమయం, ఆశ్చర్యం ప్రశ్నలను కప్పేసింది. ప్రక్కసీట్ల వైపు వెళ్ళిపోయాడు టిక్కెట్లు పరిశీలించి వాటిని ఇచ్చేస్తూ. 'పొత్తులేని సంసారం' అని మనసులోనే అనుకుంటూ.

"క్షమించండి మేడమ్- నా పేరు కృష్ణారావు. ఈ టిక్కెట్టు శ్రీ చంద్రశేఖర్‌గారిది. ఇందాక ఒకతను కేన్సిలు చేయిస్తుంటే కాళ్ళు పట్టుకు బతిమిలాడి పుచ్చుకున్నాను. నా ప్రయాణం అర్జంటు. ఎవరన్నా ప్రయాణమయినా నాకు డిఫెన్స్ తప్పదు. రిజర్వేషన్‌లేకుండా ఈ భారీ శరీరం ప్రయాణం చేయగలదా మీరేచెప్పండి. ఐ యామ్ రియల్లీ సారీ మీ శ్రీవారి పేరుమీద మీతో కలిసి ప్రయాణం చేస్తున్నందుకు."

ట్రయిన్ రాజమండ్రిలో ఆగింది. చక్కెరకేళీ, క్రీమ్ బిస్కెట్స్, బత్తాయి వగైరా తెచ్చి సీట్లోపెడుతూ తనమీదున్న కోపాన్ని తగ్గించగలిగాడు సదరు కృష్ణారావు.

"సారీ...సారీ..."

"దట్సాల్‌రైట్."

"థాంక్యూ... థాంక్యూ..."

"మెన్షన్ నాట్..."

—కోకా సాయి

(కాకినాడ)

**ఓ కథ రాయండి**

ఈ క్రింద ఇచ్చిన వాక్యాన్ని కథలో ఎక్కడయినా [illegible]

"[illegible]"

చిరునామా:

'ఓ కథ రాయండి'

స్రవంతి వారపత్రిక.

6-3-1090/2 [illegible]